విజయవంతంగా క్రీడా శిక్షణ శిబిరం

ఇల్లంతకుంట : మండల కేంద్రంలో శిక్షణలో పాల్గొన్న యువ క్రీడాకారులు

ఇల్లంతకుంట, మే 27 : మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23 రోజులుగా 13 గ్రామాలకు చెందిన యువ క్రీడాకారులకు వేసవి క్రీడా శిక్షణ శిబిరం విజయవంతంగా కొనసాగుతున్నది. ఉదయం, సాయంత్రం ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, రన్నింగ్ తోపాటు వ్యాయాయం చేయిస్తూ యువతను తీర్చిదిద్దుతున్నారు. ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఈ వేదిక ద్వారా మంచి అవకాశాలను కల్పించి వారికి గుర్తింపు పత్రాలు, స్పోర్ట్స్ టీషర్ట్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు మామిడి రాజు, శివారం, శ్రీనివాస్, క్రీడాకారులున్నారు.

కంపుకొడుతున్న కాలనీలు

- కాలువల్లో నిలిచిన మురుగు నీరు
- శుభ్రం చేయాలని కోరుతున్న గ్రామస్తులు

కోనరావుపేట, మే 27: ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు కంపుకొడుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మండలంలోని బావుసాయిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువ పరిశుభ్రం చేయకపోవడంతో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో నీరు, చెత్త కలిసి మురుగుగా మారి దుర్వాసన వెదజల్లుతున్నది. అంతేకాకుండా దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పంచాయతీ అధికారులు ఇప్పటికైనా కాలువను శుభ్రం చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా నిర్మాణంలో కొంత మేర సమస్య తలెత్తడంతో మురుగు కాలువ పూర్తి చేయలేదని అందుకే ఎక్కడక్కడ నీరు నిలిచిపోతున్నదని సమాధానమిచ్చారు. త్వరలోని కాలువ నిర్మాణం పూర్తిచేసి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు.

బావుసాయిపేట గ్రామంలోని మురుగు కాలువలో నిలిచిన నీరు

అధ్యాపకుల పల్లె బాట

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లెక్చరర్లు

చందుర్తి, మే 27: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి అధ్యాపకులు పల్లె బాట పట్టారు. సోమవారం మండలంలోని మల్యాల, నర్సింగాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా కళాశాలలో చేరండి నాణ్యమైన విద్య అందిస్తామంటూ ప్రచారం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందాలన్నారు. ఇక్కడ అధ్యాపకులు మాడుగుల కృష్ణకర్, పయ్యావుల తిరుపతి, నాగ బోయిన సంజీవయ్య, దొడ్డ రమేశ్ బాబు, దండు రమేశ్, మీసాల శ్రీనివాస్, గోటి కార్ సుమన్ ఉన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రాజేందర్

ముస్తాబాద్, మే 27 : ముస్తాబాద్ ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా గంభీరావుపేట ఎంపీడీవోగా పనిచేస్తున్న రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముస్తాబాద్ ఎంపీడీవోగా పనిచేసిన భాస్కర శర్మ సెలవుపై వెళ్లారు. దీంతో గంభీరావుపేట ఎంపీడీవోగా పనిచేస్తున్న రాజేందర్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వడంతో ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ గుంటి పాపయ్య, S/o. మల్లయ్య, పొత్తూరు, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూణ ఇల్లు H.No. 1-5 మరియు దీని యొక్క ఖాళీస్థలం కలిపి దీని యొక్క విస్తీర్ణ: 1028.50 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం. 761, పొత్తూర్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 27-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-AII

CHANGE OF NAME
★I, KATTEKOLA ANJAIAH, S/o KATTEKOLA MALLAIAH H.No. 1-16, Vill: SULTHANPUR, Mdl: ELIGAID, Dist: PEDDAPALLY, TS. changed my Name as ANGIENEE KUMAAR KATTEKOLA S/o KATTEKOLA MALLAIAH.
NTK-311247

CHANGE OF NAME
★Saini Divya, D/o Nagaiah (before marriage) H.No. 5-48, V/o Gouskulapally, Mudapally, Chandurthi mandal, Rajanna Sircilla Dist. my name was changed as Marripally Divya W/o Sathish (after marriage)
NTK-311486

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ముస్తాబాద్‌లో సెస్ నష్టం రూ.8 లక్షలు

- ఇటీవలి గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న 100 స్తంభాలు
- యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన సిబ్బందికి ప్రశంసలు
- సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ మే 27: మండలంలో రెండ్రోజుల కింద ఈదురు గాలుల వర్షానికి సెస్ సంస్థకు సుమారు రూ.8 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈదురు గాలులకు సుమారు 100 విద్యుత్ స్తంభాలు విరిగాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో వెంటనే రంగంలోకి దిగి నిరంతరం శ్రమించి విద్యుత్ స్తంభాలు, వైర్లు సరిచేసి విద్యుత్తును పునరుద్ధరించిన సిబ్బందిని అభినందించారు.

ముస్తాబాద్‌లో నూతన స్తంభాలను సరిచేస్తున్న విద్యుత్ సిబ్బంది

హరితహారం చెట్లు అగ్నికి అహుతి

. కనగర్తి, నిజామాబాద్ గ్రామాల మధ్యలోని ప్రధాన రోడ్డు వెంబడి కాలిపోయిన హరితహారం చెట్లు

గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతవుతున్నాయి. ఓ వైపు విద్యుత్ అధికారులు వైర్ల కింద ఉన్న మొక్కలను నరికేయడం, మరోవైపు రైతులు పంట చేలల్లో ఉన్న వ్యర్థాలను కాల్చివేయడంతో చెట్లు పూర్తిగా కాలిపోతున్నాయి. పచ్చదనంతో కళకళలాడాల్సిన చెట్లు పూర్తిగా అధికారుల నిర్లక్ష్యంతో లేకుండా పోతున్నాయి. దీంతో చెట్ల కోసం వెచ్చించిన లక్షల రూపాయలు వృథా అవుతున్నాయి. కనగర్తి, నిజామాబాద్ గ్రామాల మధ్యలోని ప్రధాన రోడ్డు వెంబడి హరితహారం చెట్లు కాలిపోయాయి. ఇప్పటికైనా చెట్లను రక్షించాలని వనప్రేమికులు కోరుతున్నారు.

-కోనరావుపేట, మే 27

వృద్ధాశ్రమంలో పెండ్లిరోజు వేడుక

- వృద్ధులతో కలిసి రిటైర్డ్ టీచర్ సహపంక్తి భోజనం..
- కేక్ కట్‌చేసి సంబురాలు

ఎల్లారెడ్డిపేటలో వృద్ధుల మధ్య పెళ్లిరోజు వేడుకలను జరుపుకుంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

ఎల్లారెడ్డిపేట, మే 27: నా అనే వారు ఉన్నా.. ఆదరణ లేక.. పట్టింపు లేక వృద్ధాశ్రమంలో మగ్గుతున్న వృద్ధులను సంతోష పెట్టేందుకు ఎల్లారెడ్డిపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ సరికొత్త ఆలోచన చేశారు. వృద్ధుల మధ్యే తన పెండ్లి రోజు వేడుకలను జరుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎల్లారెడ్డిపేటకు చెందిన దొడ్ల కృష్ణయ్య–చంద్రకళ దంపతులు. కృష్ణయ్య రిటైర్డ్ టీచర్. సోమవారం తమ 61వ పెండ్లి రోజు కావడంతో మండలకేంద్రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గతేడాది కూడా సైతం వివాహ వేడుకను ఇదే ఆశ్రమంలో జరుపుకున్నామని, చాలా సంతోషంగా ఉందని వృద్ధ దంపతులు తెలిపారు.

ఈదురుగాలులకు నష్టం

ముస్తాబాద్, మే 27 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఈదురుగాలులకు భారీ నష్టం సంభవించింది. ఈదురుగాలులకు దెబ్బతిన్న ఇండ్లను జడ్పీటీసీ గుండం నర్సయ్య రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండలంలో కల్గిన నష్టాన్ని కలెక్టర్‌కు విన్నవించనున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లో 50 ఇండ్లు ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. గాలులకు కోళ్ల ఫాం రేకులు లేచిపోయాయని మోహినికుంట కల్వకుంట్ల ప్రవీణ్‌రావుకు తెలిపారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

రుద్రంగి, మే 27: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్త్ మీట్‌లో భాగంగా మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో విజేతలకు సీఐ బహుమతులు అందజేశారు. వాలీబాల్‌లో రుద్రంగి స్పోర్ట్స్ క్లబ్ మొదటి స్థానం, బడితండా రెండవ .స్థానం, కబడ్డీలో బడితండా మొదటి స్థానం, గైదిగుట్ట తండా రెండవ స్థానంలో సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత సన్మార్గంలో పయనించాలని సూచించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరకోల్లాసం కలుగుతుందన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లను జిల్లా స్థాయిలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు ఉన్నారు.

రాజన్న ఆలయం.. భక్తజన సంద్రం

- 40 వేలకు పైగా దర్శించుకున్న భక్తులు

వేములవాడ టౌన్, మే 27 : వేసవి సెలవుల దృష్ట్యా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. వేకువ జామునుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడెమొక్కు తీర్చుకున్నారు. క్యూలో గంటల తరబడి నిలబడి స్వామిని దర్శించుకున్నారు. రద్దీ దృష్ట్యా ఆర్జిత సేవలను రద్దు చేశారు. శీఘ్ర దర్శనం కోసం 100 రూపాయల టిక్కెట్లు తీసుకున్న భక్తులు దాదాపు 2 గంటలపాటు వేచి ఉన్నారు. రాజన్నకు సుమారు 26 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు, రాజన్నను మధ్యాహ్నం 3 గంటల వరకే సుమారు 40 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు తిరుపతిరావు,అల్లి శంకర్, ఇన్‌స్పెక్టర్లు సంకెపల్లి పవన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి పరిస్థితిని చక్కదిద్దారు. పట్టణంలో డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

క్యూలో వేచి ఉన్న భక్తులు

వివిధ విభాగాల తనిఖీ చేసిన ఈవో

రాజన్న ఆలయ వివిధ విభాగాలను ఈవో రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు నాగుల మహేశ్, ఎడ్ల శివసాయి, లక్ష్మణ్ ఉన్నారు. కాగా, ఆలయంలో క్యూలో వేచి ఉన్న భక్తులకు ఈవో రామకృష్ణ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సుమారు 5 వేల మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.

ఉపాధిహామీ పనులపై ఆడిట్

వేములవాడ రూరల్, మే 27: వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధిహామీ పనులపై ఆడిట్ బృందం నిర్వహించిన నివేదికపై ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 2023 నుంచి జరిగిన పనులపై ఆడిట్ బృందం నివేదించిన అంశాలను గ్రామాల వారీగా చర్చించారు. పలు గ్రామాల్లో రికార్డుల్లో తప్పులు, మస్టర్‌లో కొట్టివేతలు ఉన్న వాటిపై జరిమానా విధించారు. ఉపాధిహామీ పనులు పారదర్శకంగా జరిగేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారులు, మండల అధికారులు, ఈజీఎస్ అధికారులు, ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

ఈవో రామకృష్ణ ఆకస్మిక తనిఖీ

వేతనం ఇవ్వాలని వాగ్వాదం

- పంచాయతీ కార్యదర్శితో కార్మికుడి గొడవ
- వీర్నపల్లి మండలం అడవిపదిరలో ఘటన

వీర్నపల్లి. మే 27 : నెలల తరబడి పారిశుధ్య పనులు చేస్తూ అరకొర వేతనాలు కూడా రాని స్థితిలో పంచాయతీ కార్మికులు గొడవలకు దిగాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం వీర్నపల్లి మండలం అడవిపదిరలో పారిశుధ్య కార్మికుడు శంకర్ జీతం కోసం కార్యదర్శితో గొడవకు దిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామపంచాయతీలో డబ్బులుండగా కూడా తనకు మూడు నెలలుగా జీతం ఎందుకు ఇవ్వడం లేదంటూ కార్యదర్శి రాజుతో వాగ్వాదానికి దిగినట్టు స్థానికుల ద్వారా తెలిసింది. అప్పటికే తన సొంత డబ్బులతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయిస్తున్నానని, జీపీలో డబ్బులు ఉన్నవి, లేనివి తనకు తెలుసునని చెప్పినప్పటికి శంకర్ గొడవకు దిగినట్లు సమాచారం. ఇరువురి మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో సమాచారం తెలుసుకున్న తోటి పారిశుధ్య కార్మికులు ఇరువురిని శాంతింపజేయగా వివాదం సద్దుమణిగినట్లు తెలిసింది.

అంతర్జాతీయస్థాయిలో రాణించాలి

తెలంగాణ చౌక్, మే 27: అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాంక్షించారు. వచ్చే నెల 4 నుంచి 7వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు వేములవాడకు చెందిన ఆనంద్‌రెడ్డి వితరణ చేసిన క్రీడా దుస్తులను అందజేసి, మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు ఆసక్తిగల రంగంలో ఉత్తమ ప్రతిభ చూపి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఇక్కడ శేఖర్, మహేందర్‌రెడ్డి, మునీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఒకరిపై కేసు నమోదు

రుద్రంగి, మే 27: కానిస్టేబుల్‌ను దుర్భాషలాడి, బెదిరించి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గుగులోత్ లక్ష్మణ్ మరొకరితో కలిసి రుద్రంగి శివారులో మద్యం తాగుతున్నారు. బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సూర్యప్రకాశ్ బహిరంగంగా మద్యపానం నేరమని తెలిపి ఫొటో తీయబోయాడు. గుగులోత్ లక్ష్మణ్ కానిస్టేబుల్‌ను బెదిరించి, విధులకు ఆటంకంలా వ్యవహరించడంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయానికే 'గ్రీవెన్స్ డే'

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 24 ఫిర్యాదుల స్వీకరణ

తెలంగాణ చౌక్, మే 27 : బాధితులకు సత్వర న్యాయం అందించేందుకే గ్రీవెన్స్ డే ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు స్వయంగా అందుబాటులో ఉండి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 24 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిషారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన వైఖరిని అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు.

బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఇల్లంతకుంట, మే 27 : చట్టాల పై అధికారులు, పోలీస్ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితుల నుంచి ఫిర్యాదులు ఎలా తీసుకోవాలి దానికి ఏ సెక్షన్ వర్తిస్తుంది, స్టేషన్ బెయిల్‌కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి అనే అంశాలను నేర్చుకోవాలన్నారు. జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ అకాడమీలో నూతన చట్టాలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్‌ల వారీగా శిక్షణివ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ కిరణ్ కుమార్, ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌కు అభినందన

తెలంగాణ చౌక్, మే 27: సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన చిలగాని అనూహ్య తన తండ్రి మరణవార్త విని గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలింది. ఆర్మడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సీఆర్‌పీ చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. దీంతో శ్రీనివాస్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం తన కార్యాలయంలో శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఇక్కడ ఆర్ఐ మధుకర్ ఉన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

చందుర్తి,మే 27 : చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి అనుబంధ గ్రామమైన గొల్లపల్లిలో సోమవారం భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. పోలీసుల, గ్రామస్తుల కథనం ప్రకారం.. బొజ్జ తిరుపతి, సిర్రం శ్రీనివాస్ మధ్య కొన్నేళ్ల నుంచి భూ సమస్యతో గొడవలు జరుగుతున్నాయి. శ్రీనివాస్ భూమికి దారి లేకపోవడంతో ట్రాక్టర్‌తో పక్కన ఉన్న స్థలాన్ని చదును చేస్తుండగా తిరుపతి అక్కడికి వెళ్లి అడ్డుకున్నాడు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు చేయడంతో రెండు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్త వహించాలి

వేములవాడ రూరల్, మే 27: రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని ఏఈవో అనూష సూచించారు. సోమవారం వేములవాడ మండలం రుద్రవరం పంచాయతీ ఆవరణలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏఈవో అనూష మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత డీలర్ల వద్ద రశీదును తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, లక్ష్మీరాజం, భూమయ్య, రాజిరెడ్డి, కనుకయ్య, మల్లయ్య, హన్మాండ్లు, నర్సయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

అన్నమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ

వేములవాడ, మే 27: పట్టణంలోని బాలనగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మ లూర్డురెడ్డి తల్లి అన్నమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్ర గాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ మారం కుమార్, రూరల్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, నాయకులు అంజి, పర్వేజ్, ప్రకాశ్ రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవరాజు ఉన్నారు.

కోనరావుపేట, మే 27: మండలంలోని సుద్దాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పుల శంకర్ తల్లి హనుమవ్వ వృద్ధాప్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్, సీనియర్ నేతలు న్యాలకొండ రాఘవరెడ్డి, మాసం సుమన్ ఉన్నారు. అలాగే ఉప్పుల శంకర్ కుటుంబ సభ్యులను ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

వీర్నపల్లి : విజేతగా నిలిచిన వీర్నపల్లి జట్టు సభ్యులు

యువత క్రీడల్లో రాణించాలి

వీర్నపల్లి, మే 27 : యువత క్రీడల్లో రాణించాలని రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్ అన్నారు. మండలంలోని అడవిపదిరలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు వేడుకలకు సోమవారం హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలగడంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన వీర్నపల్లి జట్టు సభ్యులకు రూ.20వేలతో పాటు బహుమతి అందించారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లారపు అరుణ్,వీర్నపల్లి మాజీ సర్పంచ్ పాటి దినకర్, మాడుపు తిరుపతి రెడ్డి, క్రీడాకారులున్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

కోనరావుపేట, మే 27: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. కోనరావుపేట మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో దోస్తీమీట్ మండల స్థాయి క్రీడాపోటీలు ముగియగా ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఇక్కడ సిబ్బంది విశాల్ తదితరులున్నారు.

క్రియేటివ్ కెరీర్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో జిల్లా విద్యార్థినులు

హైదరాబాద్‌లో జరిగిన సమ్మిట్‌లో జిల్లాలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఫైన్‌ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రజని, విద్యార్థినులు

సిరిసిల్ల రూరల్, మే 28: హైదరాబాద్‌లోని మనోహర్ హోటల్‌లో ఈనెల 25,26 తేదీల్లో జరిగిన కెరీర్ ఎడ్యుకేషన్ సమ్మిట్–2024లో జిల్లాలోని తంగళ్లపల్లి మండలం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైనాన్స్ అకాడమీ మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈసమ్మిట్‌లో యానిమేషన్, గేమింగ్, ఫొటోగ్రఫీ, ఫిలిం మేకింగ్, ఫ్యాషన్, మేకప్‌కు సంబంధించిన విభాగాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేఎన్ఏఎఫ్ ఏయూ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్, ఎంఈఎస్‌సీ సహకారంతో జర